ఎంతో మంది ఆడవారు చాలా చిన్న
వయసు నుండే ఎన్నో నెగటివ్ ఎనర్జీస్
కలిగివుంటారు. స్త్రీలలోవున్న నెగటివ్
ఎనర్జీస్‌ని అవి వారికి అవగాహనతో
లేదా అవగాహనతో ఉన్నప్పటికి వాటిని
సంతులనం మరియు పూర్తిగా
తీసివేసేందుకు అనుగుణంగా ఈ స్త్రీల
క్షమాప్రార్ధనలు వ్రాయబడినవి.

కంతమందికైతే గతజన్మలవి కూడా ఉంటాయి.

ఈ ఎఫిరిమేషన్స్  చదివి అవసరమైతే
ప్రాణవైలట్ వాండ్‌తో హీలింగ్
చేసుకోవడం ద్వారా వారి శారీరక,
భావోద్రేక, మానసిక బాధలనుండి
బయటపడగలరు.

ప్రతి స్త్రీ ఆనందంగా ఉంటే, అప్పుడు ప్రతి
గృహమూ ఆనందంగా ఉంటుంది.
ప్రతి గృహమూ ఆనందంగా ఉంటే,
అప్పుడు ప్రతి ఊరూ ఆనందంగా ఉంటుంది.
ప్రతి ఊరూ ఆనందంగా ఉంటే,
అప్పుడు ప్రతి దేశమూ ఆనందంగా ఉంటుంది.
ప్రతి దేశమూ ఆనందంగా ఉంటే,
అప్పుడు ప్రపంచమంతా ఆనందంగా ఉంటుంది.
కనుక స్త్రీలందరూ ఆనందంగా ఉండడము ముఖ్యము

Copyright © all rights reserved

# స్త్రీల అఫిర్మేషన్


మనలో చాలా మందికి అవగాహన వుండికాని,
అవగాహన లేకుండాగాని డబ్బు విషయంలో
చెడు ఆలోచనలు కలిగివుండటం వలన అవి
మనకు డబ్బు బ్లాక్స్‌ని సృష్టిస్తాయి. ఈ బ్లాక్స్
సిరిసంపదలు మనకు అందకుండా ఆపుతాయి.


ఇలాంటి స్వ బ్లాకులను తోసివేయుటకు

ఇవ్వటము మరియు ఇవ్వటము మరియు
పంచుకోవడం అలవరుచుకొనుటకు,
సంపదలను, ధనమును మన జీవితంలోనికి
ఆహ్వానించుటకు ఈ సిరి సంపదల
ఎఫిరిమేషన్స్ వ్రాయబడినవి.

ఇవి చదువుతున్నప్పుడు నిలబడి, ఖేచరి
ముద్రలోవుండి, ఎఫిరిమేషన్స్ పైన ఉన్న
చిహ్నాన్ని చూస్తూ ఉండాలి. మరియు ధనమును
ఆహ్వానించు ముద్ర అనగా బొటన వ్రేలు
మరియు మధ్య వ్రేలి చివరలను
కలిపివుంచవలెను. ఇంకా కనీసంగా
14 సార్లు గుంజిళ్ళు తీసినట్లు కాళ్ళు
కొంచెం వంచాలి.

**( క్రింది ఉన్న చిత్రాలు ఖేచరి ముద్ర మరియు
ధనమును ఆహ్వానించు ముద్ర )**


KHECHARI MUDRA


PROSPERITY  MUDRA

Copyright © all rights reserved

# సిరి సంపదల అఫిర్మేషన్

## సిరి సంపదల శక్తి పెరుగుటకు ప్రార్థన

ధనము శ్రేష్టమైనది (2 సార్లు)

ధనము చాలా చాలా శ్రేష్టమైనది (2 సార్లు)

నాకు ధనము కావలెను

అందరికి ధనము కావలెను

ప్రతి కుటుంబానికి ధనము కావలెను

ప్రతి దేశానికి ధనము కావలెను

మరియు ప్రపంచం మొత్తానికి ధనము కావలెను

ధనమా నువ్వే అన్నింటికి మూలము

ధనమా నువ్వే ఆరోగ్యానివి

ధనమా నువ్వే విద్యవు

ధనమా నువ్వే సుఖానివి

ధనమా నువ్వే ఆనందానివి

ధనమా నువ్వే ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యము

ధనమా నువ్వు నాకు చాలా ముఖ్యము

ఇవ్వడమంటే తీసుకోవడమే నేను ఏదైతే ఇస్తున్నానో

అది చాలా ఎక్కువ తీసుకుంటున్నాను

నేను ఎంత ఎక్కువ తీసుకుంటున్నానో అంత ఎక్కువ ఇస్తున్నాను.

ఇదే భగవంతుని శాసనం

నేను ధనమును ఇస్తున్నాను మరియు అంతులేని ధనమును పొందుతున్నాను.

Copyright © all rights reserved

నేను ఆహారమును ఇస్తున్నాను మరియు అంతులేని ఆహారమును పొందుతున్నాను.

నేను ప్రేమను ఇస్తున్నాను మరియు అంతులేని ప్రేమను పొందుతున్నాను.

నేను ఏది ఇస్తున్నానో మరియు పంచుతున్నానో అదే నేను తీసుకుంటున్నాను.

భగవాన్ నేను ఏది ఇస్తున్నానో మరియు పంచుతున్నానో దానిని నాకు సంవృద్ధిగా ప్రసాదించు.

ఇదే భగవంతుని శాసనం

ధనమా నదీ ప్రవాహము వలె నా వద్దకు రా

ధనమా వర్షము వలె నా మీద కురువుము.

ధనమా జలపాతము వలె నా మీద పడుము.

అంతులేని సంపద నాకు ప్రసాదించబడింది.

భగవాన్ నాకు, నా కుటుంబానికి, నా కంపెనీకి అంతులేని సౌభాగ్యాన్ని, సంపదను, ధనమును ప్రసాదించుము.

భగవాన్ ప్రతి వ్యక్తిని, ప్రతి కుటుంబాన్ని, ప్రతి దేశాన్ని అంతులేని సౌభాగ్యములతో, సందలతో, ధనముతో ఉండునట్లుగా ఆశీర్వదించండి

భగవాన్ కృతజ్ఞతలు, కృతజ్ఞతలు, కృతజ్ఞతలు.

Copyright © all rights reserved

## స్త్రీల నుండి వ్యతిరేకశక్తులను తొలగించు ప్రార్థన

నేను స్త్రీగా పుట్టినందుకు అనేక పర్యాయములు విచారించాను.

ఈ జీవిత కాలము నేను స్త్రీగా ఉండవలసి వచ్చినందుకు కొన్నిసార్లు నిరుత్సాహపడ్డాను.

నేను గాఢముగా, పూర్తిగా, మనస్పూర్తిగా నా స్థితిని అంగీకరించుచున్నాను.

నేను స్త్రీగా పుట్టినందుకు అనేక నిరాశా నిస్పృహలకు గురైఉన్నాను.

మొదటిది నా నెలసరి చాలా బాధ మరియు అసౌకర్యము

తర్వాత నా చుట్టూ ఉన్న మగవాళ్ళు తండ్రి, సోదరులు, భర్త, మగ స్నేహితులు, మగ సహుద్యోగులు నేను స్త్రీగా ఉన్నందువలన అన్ని పనులు చేయలేకపోతున్నాను.

నేను నిస్సహాయురాలినై నిస్పృహకు గురియై, ఖిన్నురాలినై నిరాదరణకు గురౌతున్నాను.

నా బాధల గురించి ఏ ఒక్కరు అర్థం చేసుకోవడం లేదు.

మరి నేను ఏమి చేయగలను.

భగవాన్ నా ఆత్మకు ఉన్న అనేక జన్మలలో ఈ స్త్రీ జన్మ ఒకటిది.

ఇదే నీ దివ్య ప్రణాళిక మరియు దివ్య నిర్దేశము.

నేను గాఢముగా, పూర్తిగా, మనస్పూర్తిగా నా స్థితిని అంగీకరించుచున్నాను.

Copyright © all rights reserved

భగవాన్ ఈ దివ్య నిర్దేశాన్ని మరియు ప్రణాళికను అంగీకరించుచున్నాను.

నాలో ఉన్న ఆత్మ స్త్రీగానీ, పురుషుడు గానీ కాదు.

నేను నీ యొక్క దివ్యాంశను. నేను నీ యొక్క బిడ్డను.

నేను గాఢముగా, పూర్తిగా, మనస్ఫూర్తిగా నా స్థితిని అంగీకరించుచున్నాను.

భగవాన్ నన్ను స్త్రీగా పుట్టించినందుకు కృతజ్ఞతలు.

నేను స్త్రీగా ఉండుట వలననే మగవారు చేయలేని చాలా పనులను చేయగల్గుతున్నాను.

భగవాన్ నేను ఈ జన్మలో స్త్రీగా ఉండుట వలన నా కర్మను బ్యాలన్స్ చేసుకోగలుగుతున్నాను. కనుకనే నేను నీ వైపు నడవగలుగుతున్నాను.

మరియు నీలో కలిసిపోయి నీలో నేను ఒక దానిని అవగలను.

నేను గాఢముగా, పూర్తిగా, మనస్ఫూర్తిగా నా స్థితిని అంగీకరించుచున్నాను.

భగవాన్ కృతజ్ఞతలు, కృతజ్ఞతలు, కృతజ్ఞతలు.

Copyright © all rights reserved